ప్రభుత్వ నిర్ణయం ఉపసంహరించుకోవాలి

ఎదులాపురం, సెప్టెంబర్ 18: ఐసీడీఎస్‌ను నిర్వీర్యం చేసేలా వరంగల్ జిల్లా గీసుకొండ మండలం ఆర్ట్యతండాలోని అంగన్‌వాడీ కేంద్రంలో మూడో తరగతి వరకు పూర్వ ప్రాథమిక విద్యను ప్రారంభించే నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని సీఐటీయూ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు బొజ్జ ఆశన్న, అన్నమొల్ల కిరణ్ డిమాండ్ చేశారు. బుధవారం ఆదిలాబాద్‌లో ఐసీడీఎస్ జిల్లా సంక్షేమాధికారి సబితను కలిసి వినతిపత్రం అందజేశారు. ఐసీడీఎస్‌ను యథావిధిగా స్వతంత్ర సంస్థగా కొనసాగించాలని కోరారు. అంగన్‌వాడీ టీచర్లకు కనీస వేతనం రూ.26 వేలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.2 లక్షలు, ఆయాకు రూ.లక్ష ఇవ్వాలని కోరారు. ఇక్కడ అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు వెంకటమ్మ, కళావతి, నజీమా, అనసూయ, శోభ, స్వరూప, హేమంత ఉన్నారు.

పీడీఎస్‌యూ 50 వసంతాల సభను జయప్రదం చేయాలి

ఎదులాపురం, సెప్టెంబర్ 18 : హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ(ఓయూ) ఠాగూర్ ఆడిటోరియంలో పీడీఎస్‌యూ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 30వ తేదీన నిర్వహించే 50 వసంతాల సభను జయప్రదం చేయాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు సాయికుమార్ పిలుపునిచ్చారు. బుధవారం ఆదిలాబాద్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. సభకు సంబంధించిన పోస్టర్‌ను విద్యార్థులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీడీఎస్‌యూ ఆవిర్భావం నాటి నుంచి నేటి వరకు విద్యారంగ సమస్యల పరిష్కారానికి పోరాటాలు నిర్వహించిందని పేర్కొన్నారు. ఈ నెల 30న జరిగే భారీ బహిరంగ సభకు విద్యార్థులు తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్ర అశోక్, నాయకులు అజయ్, తరుణ్, రాధిక, వందన, రాజేశ్వరి, అన్నపూర్ణ, పుష్పలత పాల్గొన్నారు.

సౌండ్ సిస్టం విరాళం

ఎదులాపురం, సెప్టెంబర్ 18 : ఆదిలాబాద్‌లోని కొలిపూర ప్రభుత్వ పాఠశాలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శివాజీచౌక్ బ్రాంచ్ మేనేజర్ ఎస్ శ్రీధర్ రూ.18వేల విలువ గల సౌండ్ సిస్టం విరాళాన్ని బుధవారం అందజేశారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మేనేజర్‌కు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జయ, డీ మురళి, బెజ్జంకి రవీంద్ర, సంజీవరావు, శేఖర్, భీంరావ్, పాండురంగ, ఓఎస్ శాంతమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామ సంఘాల అంతర్గత ఆడిట్

జైనథ్, సెప్టెంబర్ 18 : జైనథ్‌లోని ఐకేపీ కార్యాలయంలో బుధవారం గ్రామ సంఘాల అంతర్గత ఆడిట్‌ను సీబీవో ఆడిటర్లు రాజేందర్, గంగాధర్ నిర్వహించారు. 2024-25 సంవత్సరానికి ఆర్థిక లావాదేవీలకు సంబంధిత క్యాష్, బుక్స్, సమావేశాల పుస్తకాలు, చెక్ ఇష్యు రిజిస్టర్లను పరిశీలించారు. కార్యక్రమంలో ఏపీఎం భగవాండ్లు, సీబీవో ఆడిటర్ శ్రీనివాస్, సీసీలు శ్రీనివాస్ రెడ్డి, ఎల్టీ వెంకట్ రెడ్డి, గంగారాం, లక్ష్మి పాల్గొన్నారు.

లోకేశ్వరంలో దొంగతనం

లోకేశ్వరం, సెప్టెంబర్ 18: లోకేశ్వరంలో మంగళవారం రాత్రి ఓ ఇంట్లో దొంగతనం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. లోకేశ్వరం గ్రామానికి చెందిన వాసన వెంకటేశ్ మంగళవారం సాయంత్రం 4.45 గంటలకు మెడికల్ ప్రాక్టీస్ నిమిత్తం గడ్చాంద గ్రామానికి వెళ్లాడు. అదేరోజు రాత్రి 8.45 గంటలకు తిరిగి ఇంటికి వచ్చాడు. ఇంటి తాళం పగలగొట్టి ఉండడంతో ఇంట్లోకి వెళ్లి పరిశీలించగా దాచిన నగదు, 15 గ్రాముల బంగారాన్ని దొంగలు ఎత్తుకెళ్లారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించడంతో ఏఎస్ఐ దిగంబర్ సంఘటన స్థలానికి చేరుకొని క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్‌ను రప్పించి వివరాలు సేకరించారు. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ తెలిపారు.

ఆదిలాబాద్ నుంచి పెన్‌గంగకు తరలివెళ్తున్న వినాయకులు

నిర్మల్ అర్బన్: శోభాయాత్రలో వినాయకులు

నర్సాపూర్(జీ): నృత్యాలు చేస్తున్న యువకులు

వినాయకా..వీడ్కోలిక..

జైనథ్: పెన్‌గంగ వద్ద క్రెయిన్ సహాయంతో గణేశ్ విగ్రహాల నిమజ్జనం

బేల/జైనథ్, సెప్టెంబర్ 18: ఆదిలాబాద్, జైనథ్‌లో బుధవారం గణనాథుల నిమజ్జనం కార్యక్రమం భక్తులు వైభవంగా నిర్వహించారు. డప్పు చప్పుళ్లపై నృత్యాలు చేస్తూ శోభాయాత్ర నిర్వహించారు. పెన్‌గంగ వాగులో నిమజ్జనం చేశారు. నిమజ్జన స్థలం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జైనథ్ రూరల్ సీఐ సాయినాథ్ ఆధ్వర్యంలో భారీ పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

నిర్మల్ అర్బన్, సెప్టెంబర్ 18 : నిర్మల్‌లోని 42 వార్డుల్లోని మండపాల్లో నెలకొల్పిన 50 వినాయకుల నిమజ్జన శోభాయాత్ర మంగళవారం బుధవార్‌పేట్ కాలనీ నుంచి ప్రాత బస్టాండ్, వివేక్ చౌక్, జయశంకర్ చౌరస్తా, నగరేశ్వర్ వార్డు వరకు కొనసాగింది. ఇక్కడ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో వినాయకులకు స్వాగత కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులు వక్తలతో మాట్లాడించారు. అక్కడి నుంచి ద్యాగవాడ, ఓల్డ్ మార్కెట్, దేవరకోట ఆలయం, వన్‌టౌన్ పోలీస్ స్టేషన్, సోమవార్‌పేట్, గాంధీచౌక్, నాయుడి వాడ, బేస్తవార్‌పేట్, బంగల్‌పేట్ మీదుగా వినాయక్ సాగర్ వరకు బుధవారం సాయంత్రం వరకు కొనసాగింది. వినాయక్ సాగర్‌లో నిమజ్జనం చేశారు.

లక్ష్మణచాంద/నర్సాపూర్(జీ)/కుంటాల/దస్తురాబాద్/ఇచ్చోడ, సెప్టెంబర్ 18 : గణేశ్ నిమజ్జనోత్సవాలు లక్ష్మణచాంద, నర్సాపూర్ (జీ). కుంటాల, దస్తురాబాద్. ఇచ్చోడ మండలాల్లో మంగళ, బుధవారాల్లో భక్తి శ్రద్ధలతో వినాయక నిమజ్జనోత్సవాలు నిర్వహించారు. ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసుల బందోబస్తు నిర్వహించారు.

గణనాథుడిని దర్శించుకున్న ఎమ్మెల్యే

బోథ్: ఎమ్మెల్యే జాదవ్ అనిల్‌ను సన్మానిస్తున్న మండప నిర్వాహకులు

బోథ్, సెప్టెంబర్ 18 : కస్నుట్ట గ్రామంలో గణనాథుడిని బుధవారం ఎమ్మెల్యే జాదవ్ అనిల్ దర్శించుకున్నారు. మండప నిర్వాహకులు ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. నాయకులు పాల్గొన్నారు.

సంపూర్ణ జ్యోతి

నేరడిగొండ, సెప్టెంబర్ 18 : నేరడిగొండ మండలం లఖంపూర్ గ్రామ సమీపంలోని రామగిరి మహారాజ్ ఆశ్రమంలో సంపూర్ణ జ్యోతి కార్యక్రమానికి బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ హాజరయ్యారు. ఆశ్రమంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులతో సమావేశమై సమస్యలపై ప్రస్తావించారు. వీడీసీ చైర్మన్ ఎలేటి రవీందర్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ దేవేందర్‌రెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ సాబ్లే నానక్‌సింగ్, రాథోడ్ సురేందర్, ప్రతాప్‌సింగ్, భూమరెడ్డి, అశోక్‌రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన డీఎంహెచ్‌వో

నేరడిగొండ, సెప్టెంబర్ 18 : జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కృష్ణ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌ను బుధవారం నేరడిగొండలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. నియోజకవర్గంలోని గ్రామాల్లో దోమలు బెడద ఎక్కువ ఉండడంతో ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారని డీఎంహెచ్‌వో దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి చికిత్స అందించాలని కోరారు. ఈ విషయమై తప్పకుండా గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వ్యాధి నిరోధక చర్యలు చేపడుతామని డీఎంహెచ్‌వో తెలిపారు. ఇక్కడ జిల్లా మలేరియా అధికారి శ్రీధర్, సిబ్బంది ఉన్నారు.

గంజాయి పట్టివేత

నార్నూర్, సెప్టెంబర్ 18 : గాదిగూడ మండలం ఖడ్కి కొలాంగూడ గ్రామానికి చెందిన మడావి జైతు తన పత్తి పంటలో అంతర పంటగా గంజాయి సాగు చేస్తున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు దాడులు నిర్వహించారు. 106 మొక్కలు ఉన్నట్లు గుర్తించామని, దాని విలువ రూ.లక్ష వరకు ఉంటుంది. గంజాయి సాగు చేస్తున్న జైతుపై కేసు నమోదు చేసి బుధవారం నార్నూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రహీంపాషా అధ్యక్షతన రిమాండ్‌కు తరలించామని ఎస్ఐ మహేశ్ తెలిపారు.

ఫోన్ పోయిందని ఆత్మహత్యాయత్నం

భైంసా, సెప్టెంబర్ 18: సెల్‌ఫోన్ పోయిందంటూ మద్యం మత్తులో ఓ వ్యక్తి బ్రిడ్జిపై నుంచి దూకిన ఘటన బుధవారం భైంసాలో చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం..బామ్నితండాకు చెందిన కాశీనాథ్ సెల్‌ఫోన్ మరమ్మతు కోసం భైంసాకు వచ్చి మద్యం సేవించి పడిపోయాడు. భార్య బులాబాయి ఫోన్ చేసిన స్పందించకపోవడంతో భైంసాకు చేరుకొని ఆటో స్టాండ్ వద్ద ఆరా తీయగా స్థానిక వైన్స్ వద్ద పడిపోయినట్లు తెలిపారు. దీంతో వెంటనే ఆటోలో గ్రామానికి తీసుకెళ్తుండగా ఆర్టీసీ డిపో వద్ద ఆటో ఆపి సెల్‌ఫోన్ పోయిందన్న కారణంతో బ్రిడ్జిపై నుంచి కిందకు దూకడంతో తీవ్ర గాయాలయ్యాయి. స్థానిక ఏరియా దవాఖానకు తరలించి చికిత్స అందిస్తున్నారు.

డ్రోన్ కెమెరాతో గణేశ్ నిమజ్జనం పర్యవేక్షణ

డ్రోన్ కెమెరాలో శోభాయాత్రను పర్యవేక్షిస్తున్న కలెక్టర్,ఎస్పీలు

ఎదులాపురం, సెప్టెంబర్ 18 : ఆదిలాబాద్‌లో నిర్వహించిన గణేశ్ నిమజ్జనం కార్యక్రమాన్ని మంగళవారం రాత్రి 11 గంటలకు కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ గౌష్ ఆలం డ్రోన్ కెమెరా ద్వారా పర్యవేక్షించారు. వినాయక్‌చౌక్ నుంచి బొక్కలగూడ, ఖానాపూర్‌లో ఏర్పాటు స్వయంగా పర్యవేక్షించారు. డ్రోన్‌ద్వారా భద్రత, శోభాయాత్ర, ట్రాఫిక్ నియంత్రణ తదితర వాటిని పర్యవేక్షించారు.

సెప్టెంబర్ 17 ముమ్మాటికి విద్రోహ దినమే

కుభీర్, సెప్టెంబర్ 18: సెప్టెంబర్ 17 ముమ్మాటికి విద్రోహ దినమేనని దీనిని హిందూ ముస్లింల మధ్య జరిగిన పోరాటంగా చిత్రీకరించి మతవిద్వేశాలు రెచ్చగొడుతూ కాంగ్రెస్, బీజేపీ పబ్బం గడుపుకుంటున్నాయని సీపీఐ(ఎంఎల్) రాష్ట్ర నాయకుడు రాజన్న పేర్కొన్నారు. చాత గ్రామంలో విద్రోహ దినం సదస్సును నిర్వహించి ర్యాలీ తీశారు. ఒక పార్టీ విలీన దినమని, మరో పార్టీ ప్రజాపాలన దినమని, విమోచన, విముక్తి అంటూ రకరకాల పేర్లతో అనాటి పోరాటాన్ని అవహేళన చేస్తున్నాయని అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని అధ్యయనం చేసి ఆస్ఫూర్తితో ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబించే ప్రభుత్వాలపై రాజీలేని పోరాటాలకు సిద్ధం కావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు లక్ష్మణ్, దేవీదాస్, శంకర్, ముత్తుబాయి, లక్ష్మీబాయి, కార్యకర్తలు పాల్గొన్నారు.

108లో ప్రసవం

నార్నూర్, సెప్టెంబర్ 18 : గాదిగూడ మండలం కొలాంగూడ గ్రామానికి చెందిన సోన్‌కాంబ్లే నాగినికి బుధవారం ప్రసవ నొప్పులు మొదలయ్యాయి. కుటుంబ సభ్యులు వెంటనే 108కు సమాచారం అందించారు. ప్రసవవేదన భరిస్తున్న తల్లిని వాహనంలో రిమ్స్‌కు తరలిస్తుండగా దుబ్బగూడ గ్రామ సమీపం వద్ద శిశువుకు జన్మనిచ్చిందని ఈఎంటీ సంతోష్, పైలెట్ ఆత్రం లచ్చు తెలిపారు. తల్లీశిశువు ఆరోగ్యంగా ఉన్నారని తెలిపారు.

నాణ్యమైన ఆహారం అందించాలి

బోథ్, సెప్టెంబర్ 18 : విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని అఖిల భారత విద్యార్థి సమైక్య మండల ప్రధాన కార్యదర్శి ప్రేమ్ అన్నారు. బుధవారం బోథ్‌లోని ఎస్టీ సంక్షేమ హాస్టల్‌ను సందర్శించారు. విద్యార్థులను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. హాస్టల్ గోడ ప్రమాదకరంగా మారిందని, ఎటువంటి నష్టం జరగకముందే గోడను నిర్మించాలని డిమాండ్ చేశారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

బోథ్, సెప్టెంబర్ 18: బోథ్ మండలం పిప్పల్‌ధరి గ్రామ మాజీ సర్పంచ్ తొడసం భూమన్న ఇటీవల మృతి చెందాడు. బాధిత కుటుంబ సభ్యులను బుధవారం రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యురాలు కుస్రం నీలాదేవి పరామర్శించారు. ఆమె వెంట మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ సత్యనారాయణ, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ భీంరావ్, నాయకులు జుగ్నాక్ మోతీరాం, పెందూర్ లక్ష్మణ్‌రావ్ ఉన్నారు.

పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలి

తాంసి, సెప్టెంబర్ 18: భీంపూర్, తాంసి మండలాల్లోని ఆయా పాఠశాలల్లో టీయూటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టీయూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్ మాట్లాడుతూ పీఆర్సీ, డీఏ బకాయిలు ప్రకటించాలని వెంటనే పెండింగ్ బిల్లులను మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా అసోసియేషన్ ప్రెసిడెంట్ బలిరాం, తాంసి అధ్యక్ష, కార్యదర్శులు నాగన్న, సత్యనారాయణ, సీనియర్ నాయకులు విలాస్ గౌడ్, భీంపూర్ అధ్యక్షుడు శివారెడ్డి పాల్గొన్నారు.

పారిశుధ్య పనుల పరిశీలన

బోథ్, సెప్టెంబర్ 18 : బోథ్ మండలం సొనాల గ్రామంలో చేపడుతున్న పారిశుధ్య పనులను బుధవారం డీఎల్పీవో ఫణిందర్ పరిశీలించారు. కార్మికులకు తగు సూచనలు చేశారు. అనంతరం గ్రామ పంచాయతీలో ఏర్పాటు మోడల్ ప్రజా ఫిర్యాదుల విభాగం కోసం అవసరమైన గదిని పరిశీలించారు. శానిటేషన్ రిజిస్టర్లు పరిశీలించారు. డీఎల్పీవో వెంట ఎంపీడీవో జీవన్ రెడ్డి, కార్యదర్శి వెంకట రమణ, బిల్ కలెక్టర్ ఉన్నారు.

పరిశుభ్రతతోనే ఆరోగ్యం

భీంపూర్, సెప్టెంబర్ 18 : వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యంగా ఉంటారని భీంపూర్ ఎంపీడీవో గోపాలకృష్ణారెడ్డి అన్నారు. మర్కాగూడలో స్టీల్ బ్యాంకును ప్రారంభించారు. గ్రామస్తులకు చెత్తబుట్టలు, కూరగాయల మొక్కలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం ప్రసాద్, ఈజీఎస్ ఈసీ నరేందర్, సీసీలు, టీఏలు,ఎఫ్ఏలు పాల్గొన్నారు.

వందశాతం పన్ను వసూలు చేయాలి

నార్నూర్, సెప్టెంబర్ 18 : మండలంలోని గ్రామ పంచాయతీ పరిధిలో వందశాతం పన్ను వసూలు చేసేలా కృషి చేయాలని డివిజన్ పంచాయతీ అధికారి ప్రభాకర్ కార్యదర్శులకు సూచించారు. మండల కేంద్రంతో పాటు తాడిహత్నూర్ గ్రామ పంచాయతీలో పారిశుధ్య పనులను బుధవారం పరిశీలించారు. పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని వీధుల్లో పెంట కుప్పలు, పిచ్చిమొక్కలు, మురుగు కాలువల్లో చెత్తాచెదారం తొలగించాలన్నారు. ఆయన వెంట మండల పంచాయతీ అధికారి స్వప్నశీల, పంచాయతీ కార్యదర్శులు రాజశేఖర్, మోతీరాం ఉన్నారు.

రైతు బీమా పత్రాల పరిశీలన

లక్ష్మణచాంద, సెప్టెంబర్ 18: లక్ష్మణచాంద మండలం పొట్టపెల్లి(కె) గ్రామానికి చెందిన రైతు పోతుగంటి సాయన్న ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. రైతు బీమా పథకానికి ఆయన అర్హుడు కావడంతో బుధవారం మండల వ్యవసాయాధికారి వసంత్ కుమార్ బాధిత కుటుంబం నుంచి వివరాలు సేకరించారు. ప్రభుత్వ పరంగా సహాయం అందేలా చూస్తానని ఆయన వారికి హామీ ఇచ్చారు. ఆయన వెంట పోతుగంటి భూమేశ్ ఉన్నారు.

అంబేద్కర్ విగ్రహావిష్కరణ

నిర్మల్ అర్బన్, సెప్టెంబర్ 18: నిర్మల్‌లోని శాంతినగర్ కాలనీలో బుధవారం భారతరత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని సభ్యులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటస్వామి, జిల్లా అధ్యక్షుడు రంజిత్, లక్ష్మణ్, ప్రభాకర్, శ్రీనివాస్, అడెల్లు, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ధర్మసాగర్ చెరువుపై వాకింగ్ ట్రాక్ తొలగించాలి

నిర్మల్ అర్బన్, సెప్టెంబర్ 18: నిర్మల్‌లోని ధర్మసాగర్ చెరువుపై నిర్మించిన వాకింగ్ ట్రాక్‌ను తొలగించి బఫర్ జోన్ ఎఫ్‌టీఎల్ సరిహద్దులతో చెరువును పునరుద్ధరించాలని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ సయ్యద్ హైదర్ బుధవారం కలెక్టర్ అభిలాష అభినవ్‌కు వినతిపత్రం అందజేశారు. ఇక్కడ అరవింద్, సోఫి మహ్మద్, అర్షద్ ఉన్నారు.

బ్యాక్టీరియా ఎండాకు తెగులును గమనించాలి

సోన్, సెప్టెంబర్ 18 : వర్షాకాలంలో సాగు చేసిన వరి పంటలో రైతులు బ్యాక్టీరియా ఎండాకు తెగులును గమనించాలని మండల వ్యవసాయశాఖ అధికారి వినోద్ అన్నారు. కూచన్‌పల్లి గ్రామంలోని వరి పంటను బుధవారం ఆయన పరిశీలించారు. రైతులు నత్రజని ఎరువులను వాడకూడదని, గట్లపై పిచ్చి మొక్కలు పెరగకుండా చూసుకోవాలన్నారు. పొలంలో ఉన్న నీటిని ఎప్పటికప్పుడు పంపివేయాలన్నారు. ప్రస్తుతం పొట్టదశలో పంట ఉండడంతో కాపర్ ఆక్సిక్లోరైట్, ప్లాంటోమైసిన్ కలిపి పిచికారీ చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈవోలు ప్రగతి, ఉమా, రైతులు పాల్గొన్నారు.

నూతన పింఛన్ విధానం ప్రభుత్వానికి భారం

ముథోల్, సెప్టెంబర్ 18 : నూతన పింఛన్ విధానం రాష్ట్ర ప్రభుత్వానికి భారంగా మారిందని సీపీఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కృష్ణారావు అన్నారు. బుధవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్నికల ప్రచారం చేసి ఓటు నమోదుపై అవగాహన కల్పించారు. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకున్న వారిని సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు రవి, గంగాధర్, నారాయణ, అధ్యాపకులు పాల్గొన్నారు.

కుభీర్, సెప్టెంబర్ 18 : కుభీర్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, హైస్కూల్, కేజీబీవీలో సీపీఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కృష్ణారావు ఉపాధ్యాయులకు ఓటు నమోదుపై అవగాహన కల్పించారు. అనంతరం కుభీర్ హైస్కూల్‌లో ఇటీవల ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో సాయన్న, నవీన్, సూర్యకాంత్, భాస్కర్, హన్మంతరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జూనియర్ ఎయిర్‌లైన్స్ పైలెట్‌గా పార్డి(బీ) యువతి

కుభీర్, సెప్టెంబర్ 18 : కుభీర్ మండలం పార్డి(బీ) గ్రామానికి చెందిన పవార్ అనిత-దేవీదాస్ దంపతుల కూతురు పవార్ రవీనా ఇండియన్ ఎయిర్‌లైన్స్‌లో జూనియర్ పైలెట్‌గా ఎంపికై శిక్షణను సైతం పూర్తి చేసుకుంది. ఆమె 1 నుంచి నాలుగో తరగతి వరకు స్థానిక ఎల్బీఎం పాఠశాల, పదో తరగతి వరకు ప్రభుత్వ గురుకుల పాఠశాల, ఇంటర్ నిర్మల్‌లోని దీక్షా జూనియర్ కళాశాల, తదనంతరం హైదరాబాద్‌లోని స్టార్ ఫ్లైయర్స్ ఏవియేషన్ అకాడమీలో ఏవియేషన్ ఎర్‌లైన్స్ కోర్సు పూర్తి చేసింది. 2024 ఫిబ్రవరి నోటిఫికేషన్ రాగా అందులో ఇండియన్ ఎయిర్‌లైన్స్‌కు సెలక్షన్ అయింది.

నమస్తే తెలంగాణ
CLASSIFIED
WANTED
jobs Apply Now!
★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-331771-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

పరామర్శ

బోథ్, సెప్టెంబర్ 18 : సొనాల గ్రామానికి చెందిన షేక్ అల్లా బకాష్, కస్నుట్ట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఆకుల నడ్పన్న, నల్ల అడెల్లు అమ్మ ఇటీవల మృతి చెందారు. బాధిత కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే జాదవ్ అనిల్ పరామర్శించారు. ఆయన వెంట నాయకులు ఉన్నారు.

బజార్‌హత్నూర్, సెప్టెంబర్ 18: బజార్‌హత్నూర్ మండలం దేగామా గ్రామానికి చెందిన ఎక్కర్ల మల్లేశ్ తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. బాధిత కుటుంబ సభ్యులను, బీఆర్ఎస్ నాయకుడు మడిగే రమేశ్, సతీమణి శస్త్ర చికిత్స చేయించుకుని విశ్రాంతి తీసకుంటున్న విషయం తెలిసి వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే జాదవ్ అనిల్ పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు చిల్కూరి భూమయ్య, రాజారాం, చంద్రశేఖర్ ఉన్నారు.

కత్తితో హల్ చల్ : నిందితుల అరెస్ట్

తాంసి, సెప్టెంబర్ 18 : హస్నాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని బొరుసులో మంగళవారం గణేశ్ నిమజ్జనంలో కత్తితో హల్‌చల్ చేసిన నలుగురు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ శివరాం తెలిపారు. నిందితులు మక్కల దినేశ్, దోత్రే నిఖిల్, దోత్రే బాలాజీ, మేట్ కర్ విష్ణును అరెస్టు చేయగా మరో ఇద్దరు మెట్‌కర్ విశాల్, దోత్రే చందులు పారిపోగా వారిని కూడా పట్టుకొని రిమాండ్‌కు తరలిస్తామన్నారు. గ్రామస్తులు ఎటువంటి భయాందోళనకు గురికావద్దని అన్నారు.

మాల సంఘం కార్యవర్గం

జైనథ్, సెప్టెంబర్ 18 : మండల మాల సంఘం కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలాధ్యక్షుడిగా దేవల్ల సంజీవ్, గౌరవాధ్యక్షుడిగా చిన్నన్నా, ప్రధాన కార్యదర్శిగా జక్కుల సుదర్శన్, కోశాధికారిగా కామెరి భూమన్న, ఉపాధ్యక్షులుగా పొట్ట అశోక్, దాసరి ప్రభాకర్, జాయింట్ సెక్రటరీగా బత్తుల శరత్, కార్యదర్శులుగా సిల్వర్ నవీన్, బండి సతీశ్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా మహేశ్, సలహాదారులుగా కొప్పుల దేవన్న, బండి పొచ్చన్న, భూమన్న, దార్కు లింగన్న, అడెల్లును ఎన్నుకున్నారు.

నష్టపరిహారం అందించాలి

బజార్‌హత్నూర్, సెప్టెంబర్ 18: బజార్‌హత్నూర్ మండలం పిప్పిరి గ్రామ సమీపంలో ఇటీవల స్టోన్ క్రషర్ క్వారీ గుంతలో పడి మృతి చెందిన బాలిక (సంజన) కుటుంబానికి రూ.25లక్షల నష్టపరిహారం అందించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు అరెల్లి మల్లేశ్ డిమాండ్ చేశారు. బుధవారం పిప్పిరిలోని కంకర మిషన్ పరిసర ప్రాంతంలో నివాసముంటున్న బాధిత కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుమతులు గడిచిపోయిన ఇష్టానుసరంగా నిబంధనలకు విరుద్ధంగా పనులు చేపట్టిన క్వారీల యాజమానులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

విద్యార్థులకు ప్రోత్సాహం

తలమడుగు, సెప్టెంబర్ 18 : భరంపూర్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఏకలవ్య స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఏకలవ్య ఫౌండేషన్ ఇన్‌చార్జి హరీశ్ మాట్లాడుతూ ప్రతి నెల ఒక అంశంపైన ఏకలవ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందిస్తున్నామని తెలిపారు.

వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరు మృతి

నిర్మల్ అర్బన్, సెప్టెంబర్ 18 : నిర్మల్‌లోని గాంధీపార్కు ఎదురుగా ప్రమాదవశాత్తు బైక్ అదుపు తప్పి యువకుడు మృతి చెందిన ఘటన మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. నిర్మల్‌లోని కురన్నపేట్ కాలనీకి చెందిన లక్ష్మణ్- కవిత దంపతులకు ఇద్దరు కుమారులు. దుకాణం నడిపిస్తూ జీవనం గడుపుతూ ఇద్దరు కుమారులను చదివిస్తున్నారు. సుంక దరహాస్ ద్విచక్ర వాహనంపై మరో యువకుడితో కలిసి శివాజీ చౌక్ వైపు వెళ్తుండగా ప్రమాదవశాత్తు అదుపుతప్పి పడిపోయాడు. తీవ్ర రక్తస్రావం అయిన దరహాస్‌ను వెంటనే దవాఖానకు తరలించగా అప్పటికే మృతి చెందాడు.

ప్రమాదవశాత్తు చెరువులో పడి..

తానూర్, సెప్టెంబర్ 18 : తానూర్‌కు చెందిన యాసీర్‌ఖాన్ (19) ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందినట్లు ఎస్ఐ లోకం సందీప్ తెలిపారు. ఎస్ఐ వివరాల ప్రకారం.. యాసీర్‌ఖాన్ సింగన్‌గావ్ గ్రామ సమీపంలో గల చెరువు వద్ద మేకలను మేపి బుధవారం మధ్యాహ్నం మేకలను కడగడానికి చెరువుకు వెళ్లాడు. మేకలను కడుగుతుండగా కాలుజారి చెరువులో ప్రమాదవశాత్తు పడి మృతి చెందాడు. తండ్రి మోసిన్‌ఖాన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ద్విచక్రవాహనాలు ఢీ : ఇద్దరికి గాయాలు

లక్ష్మణచాంద, సెప్టెంబర్ 18: లక్ష్మణచాంద మండలం పీచర, సోన్ మండలం బొప్పారం గ్రామాల మధ్య బుధవారం రెండు ద్విచక్ర వాహనాలు ఢీ కొన్నాయి. ఈ ప్రమాదంలో మల్లాపూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగన్న, తిర్‌పెల్లి గ్రామానికి చెందిన ఉపేందర్‌కు గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు అంబులెన్స్‌కు సమాచారం అందించడంతో వారిని నిర్మల్‌లోని దవాఖానకు తరలించారు.

విద్యుత్‌షాక్‌తో వృద్ధుడు మృతి

కడెం, సెప్టెంబర్ 18 : సారంగాపూర్ గ్రామానికి చెందిన ఎగుర్ల బీరయ్య (78) విద్యుత్ షాక్‌తో మృతి చెందినట్లు ఎస్ఐ కృష్ణసాగర్‌రెడ్డి తెలిపారు. బీరయ్య తన మేకకు మేత కోసం గ్రామ సమీపంలోని మార్కపు రాజన్న తోట సమీపంలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ వద్ద తీగలు లాగే ప్రయత్నం చేశాడు. ప్రమాదవశాత్తు విద్యుత్ తీగ కాలికి తగిలి షాక్‌తో తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. చికిత్స నిమిత్తం దవాఖానకు తరలిస్తున్న క్రమంలో మృతి చెందాడు. ఆయన కుమారుడు రాజేందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

గణేశ్ నవరాత్రి ఉత్సవాలు విజయవంతం

ఎదులాపురం, సెప్టెంబర్ 18 : గణేశ్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిశాయని సనాతన హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు ప్రమోద్ కుమార్ ఖత్రి అన్నారు. బుధవారం ఆదిలాబాద్‌లోని ప్రెస్ క్లబ్‌లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గణేశ్ నిమజ్జన ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా సహకరించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ గౌష్ ఆలం ప్రత్యేక శ్రద్ధతో 1000 మంది పోలీసు సిబ్బంది నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో గౌరవాధ్యక్షుడు బండారి వామన్, ప్రధాన కార్యదర్శి మాధవ్, సభ్యులు ఆనంద్, సంజీవ్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు ఆహ్వానం

ఎదులాపురం, సెప్టెంబర్ 18: జాతీయ భాష హిందీ దినోత్సవ వేడుకలకు విశిష్ట అతిథులుగా కలెక్టర్ రాజర్షి షాకు హిందీ భాష సేవా సమితి జిల్లా అధ్యక్షుడు సుకుమార్ పెట్కులే, హిందూ ఉత్సవ సమితి జిల్లా అధ్యక్షుడు గుజరాతి ప్రమోద్ ఖత్రితో కలిసి ఆహ్వానపత్రికను అందించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ నెల 20న జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరిగే హిందీ వారోత్సవ ముగింపు కార్యక్రమం ఉంటుందన్నారు. కార్యక్రమంలో హిందీ భాష సేవా సమితి కోశాధికారి చంద్రశేఖర్, అంబేకర్ పాల్గొన్నారు.

పీఆర్టీయూ కార్యవర్గం

దస్తురాబాద్, సెప్టెంబర్ 18 : ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు తోట నరేంద్ర బాబు అన్నారు. మండల కేంద్రంలో బుధవారం పీఆర్‌టీయూ(టీఎస్) మండల కమిటీని రాష్ట్ర, జిల్లా నాయకుల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలాధ్యక్షుడిగా సీహెచ్ వెంకట్ నర్సింహ రావు, ప్రధాన కార్యదర్శిగా వెంకట్ నారాయణ, అసోసియేట్ అధ్యక్షుడిగా డీ మల్లేశ్, మహిళా ఉపాధ్యాక్షురాలిగా వెన్నెల, కార్యదర్శిగా సునేశాను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్‌ఎం గంగాధర్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కోట వేణు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు రవీందర్, నాయకులు పాల్గొన్నారు.

కడెం, సెప్టెంబర్ 18 : కడెం మండల పీఆర్టీయూ కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలాధ్యక్షుడిగా బోయిని వెంకటరమణ, ప్రధాన కార్యదర్శిగా బొమ్మిడి మహేశ్వర్, అసోసియేట్ అధ్యక్షుడిగా దామోదర్, మహిళా ఉపాధ్యక్షురాలిగా విద్యాలత, కార్యదర్శిగా గంగారాంను ఎన్నుకున్నట్లు అధ్యక్షుడు వెంకటరమణ తెలిపారు. కార్యక్రమంలో పీఆర్టీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తోట నరేంద్రబాబు, వెంకటరమణరావు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కోట వేణు, ఎన్నికల అధికారి రమేశ్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎస్పీ, అధికారులకు సన్మానం

నిర్మల్ చైన్‌గేట్, సెప్టెంబర్18: నిర్మల్‌లో గణేశ్ నిమజ్జనం శాంతియుత వాతావరణంలో నిర్వహించినందుకు ఎస్పీ జానకిషర్మిల, డీఎస్పీ గంగారెడ్డి, టౌన్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్‌కుమార్‌ను గుల్జార్ మస్జీద్ మేనేజింగ్ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు సయ్యద్ బషీర్ అలీ, మహ్మద్ వహీద్ శాలువాతో సన్మానించారు.

వివాహిత అదృశ్యం

ఎదులాపురం, సెప్టెంబర్ 18: మావల పోలీస్ స్టేషన్ పరిధిలోని రాంనగర్‌కు చెందిన వివాహిత(23)అదృశ్యమైనట్లు ఎస్ఐ విష్ణువర్ధన్ తెలిపారు. బుధవారం మధ్యాహ్నం పుట్టింటికి వెళ్తానని రాంనగర్ నుంచి బయలుదేరి వెళ్లింది. తల్లిగారింటికి వెళ్లలేదు. కుటుంబీకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ ఏడాది ఏప్రిల్‌లో వివాహం జరిగింది.

అంత్యక్రియలు

ఎదులాపురం, సెప్టెంబర్ 18: డైట్ మైదానం సమీపంలో గుడిసెలు వేసుకుని నివాసముంటున్న ఓ మహిళ అనారోగ్యంతో బుధవారం మృతి చెందింది. అంత్యక్రియలు చేయడానికి కూడా డబ్బులు లేని పరిస్థితిలో ఆ మహిళకు బెస్ట్ ఫ్రెండ్స్ హెల్ప్ వెల్ఫేర్ సొసైటీ సంప్రదాయ ప్రకారం అంత్యక్రియలు చేశారు. స్థానిక పిట్టలవాడ వైకుంఠధామంలో మహిళ పార్థివ దేహానికి ఆమె కుమారుడితో కుటుంబ సభ్యుల సమక్షంలో అంతిమ సంస్కారం నిర్వహించారు. ఇక్కడ బెస్ట్ ఫ్రెండ్స్ హెల్ప్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్, హ్యూమన్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు ఇంతేకాబ్ ఆలం ఉన్నారు.

యశ్వంత్‌రావ్ భీంరావ్ వర్ధంతి

ఎదులాపురం, సెప్టెంబర్ 18 : ఆదిలాబాద్ భుక్తాపూర్‌లోని మహాప్రజ్ఞ బుద్ధ విహార్‌లో భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా శాఖ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పుత్రుడు భయ్యా సాహెబ్ యశ్వంత్‌రావు అంబేద్కర్ 49వ వర్ధంతి సభ బుధవారం నిర్వహించారు. యశ్వంత్ రావ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రత్నజాడే ప్రజ్ఞకుమార్, సభ్యులు రాందాస్‌బాలేరావ్, అన్నరావు టిక్తే, రాజుహట్కరే, బేబిబాయి, అనిల్ పాల్గొన్నారు.

కారు బోల్తా : తండ్రి, కొడుకు గాయాలు

ఎదులాపురం, సెప్టెంబర్ 18 : ఇచ్చోడ మండలం నుంచి ఆదిలాబాద్‌కు వస్తున్న కారు మావల బైపాస్ వద్ద అతివేగంగా అదుపుతప్పిబోల్తా పడింది. కారు డ్రైవింగ్ చేస్తున్న సంతోష్(40), కుమారుడు హర్ష(12)కు గాయాలయ్యాయి. స్థానికులు ఇద్దరిని బయటకు తీసి వాహనంలో పట్టణంలోని ప్రైవేట్ దవాఖానకు తరలించారు.